303180

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

నమ్మకమైన బంగారం, వజ్రములు నగలకు
LKS
జ్వాయిలర్సు
ఫోన్: 32775
203, N.S.C. బోస్ రోడ్డు, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER 'DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 114

100% టెరిలిన్ సూటింగులకు షర్టింగులకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
గవర్నరుపేట • విజయవాడ

విజయవాడ, గురువారం 24 - 7 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు 12 పైసలు

భూమండలానికి చంద్రలోక విజేతల తిరుగుప్రయాణం సగం పూర్తి

నేడే పసిఫిక్ సముద్రంలో 'అపోలో-11' అవతరణ

వ్యోమగాముల విన్యాసాలు టెలివిజన్ ద్వారా ప్రసారం

హూస్టన్, జులై 23

అమెరికన్ వ్యోమగాములు నీల్‌ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్‌డ్రిన్, మైకేల్‌కాలిన్స్‌లు 'అపోలో-11' అంతరిక్ష నౌకలో భూమికి తిరిగి వస్తూ మొత్తం ప్రయాణంలో సగం దూరం వచ్చారు. 'అపోలో-11' రేపు పసిఫిక్ సముద్రంలో హవాయ్ దీవులకు సమీపంలో దిగుతుంది.

అపోలో-11 నౌక ప్రస్తుతం భూమికి 140 వేల మైళ్ళ దూరంలో వున్నది.

ఈ నౌకలోనుంచి నేరుగా ప్రసారం చేయబడిన వర్ణ చిత్రాలను నిన్నరాత్రి అమెరికా ప్రజలు టెలివిజన్‌లో తిలకించారు.

నీల్‌ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్‌డ్రిన్‌లు తమ శాస్త్రీయ పరికరాలను, మరి కొన్ని విన్యాసాలను చూపించారు.

వ్యోమగాములు ఉల్లాసంగా వున్నట్లు కనిపించారు. వీరు చంద్రునిపై దిగినప్పుడు సేకరించిన రాళ్ళు, మట్టిగల పెట్టెలను, వాటిని త్రవ్వడానికి ఉపయోగించిన సాధన సామగ్రిని కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం 20 నిముషాలపాటు ప్రసారమైంది.

నిన్న సాయంత్రం అపోలో-11 నౌకకు హూస్టన్ ప్రయోగ కేంద్రానికి మధ్య ఎరియల్ పరిగా పని చేయనందున 40 నిముషాలపాటు వార్తా సంబంధాలు లేవు.

ఈ సంబంధాలు పునరుద్ధరించబడిన తర్వాత అర్థంకాని ధ్వనులు చాలాసేపు వినవచ్చినవని, ఇవి అపోలో-11 నుంచి వచ్చినట్లుగా తాము భావించలేదని ప్రయోగ కేంద్రం అధికారులు పేర్కొన్నారు. ఈ ధ్వనులు క్రీడా కేంద్రంలో సంతోషం పట్టలేక ప్రేక్షకులు కేకలు వేసినప్పుడు వినిపించే ధ్వనులవలె వున్నవని వీరు అన్నారు.

అపోలో-10 నౌక ప్రయాణంలో వుండగా లోగడ ఇలాంటి అర్థం కాని ధ్వనులు కొన్ని వచ్చాయన్నారు.

అపోలో-11 నౌక తిరుగు ప్రయాణములో గంటకు మూడు సార్లు తనకు తాను పరిభ్రమిస్తున్నదని, నౌక ఉపరితలంలోని ఏ ఒక భాగం కూడా సూర్యుని వేడికి గాని లోదీప్తిలోని శీతలానికి గాని గురి కాకుండా సమస్థాయి శీతోష్ణస్థితిలో ప్రయాణిస్తూ వస్తున్నదనివిహూస్టన్‌లోని ప్రయోగ కేంద్రం అధికారులు పేర్కొన్నారు.

కొంతసేపు వ్యోమగాములే, ప్రయోగ కేంద్రం అధికారులు మాటలు నిలిపివేశారు. ఆ తర్వాత అపోలో-11 చోదకుడు మైకేల్ కాలిన్స్ హూస్టన్ కేంద్రం అధికారులతో ఇలా మాట్లాడారు:

ఇప్పుడు మా మాటలు ఎలా వినిపిస్తున్నవి?

హూస్టన్ అధికారి: మీ మాటలు స్పష్టంగా, పెద్దగా వినబడుతున్నాయి.

కాలిన్స్: అయితే, కొత్త విశేషాలు ఏమిటి?

అధికారి: మీ వద్ద వున్నటువంటి కొత్త వస్తువులు చంద్రోపరితలం పై గల రాళ్ళు మట్టి ఎంత వుంటాయో చూడామని కుతూహలంతో వున్నాము.

కాలిన్స్: ఇవి ఇక్కడి పెట్టెలలో భద్రముగానే ఉన్నాయి.

మరి కొద్ది సేపటి తర్వాత వ్యోమగాములు, హూస్టన్ అధికారులతో ఇలా అన్నారు:

ఇక్కడ కూర్చుంటే చాలా బాగుంది. భూమండలాన్నిచూస్తూ కూర్చున్నాము. అది రాను రాను పెద్దదవుతోంటేను, చంద్రమండలం పోను పోను చిన్నదవుతుంటేను చూడ ముచ్చటగా వుంది.

పసిఫిక్ సముద్రంలోని హవాయ్ దీవులకు నేరుగా రావడానికి వీలుగా లోదీలో వున్న అపోలో నౌక గమనాన్ని కొద్దిగా మార్చారు. నేడు వ్యోమగాములు చేసిన పని యిదే.

వ్యోమగాముల విచిత్ర విన్యాసాలు

అపోలో-11 లోని ముగ్గురు వ్యోమగాములు నిన్న రాత్రి పూర్తిగా విశ్రాంతి తీసుకున్నారు. వీరు అమెరికాలోని టెలివిజన్ ప్రేక్షకులను 20నిముషాలపాటు విచిత్రమైన పనులు చేసి ఉల్లాసం కలిగించారు.

అపోలో-11 చోదకుడు మైకేల్ కాలిన్స్ ఒక చెంచాడు నీరు తీసుకుని పైకి చూపుతూ ఆ చెంచాను తల క్రిందులు చేశారు. కాని ఒక చుక్క కూడా క్రింద పడలేదు. నౌకలో భారరహిత స్థితి వుండడమే దీనికి కారణం. ఆ తర్వాత చెంచాలో వున్న నీటిని గట్టిగా రాదినప్పుడు నీటి చుక్కలు పైకి ఎగిరాయి. ఆ చుక్కలను కాలిన్స్ తన నోటితో అంది పుచ్చుకున్నారు.

రెండవ వ్యోమగామి ఎడ్విన్ ఆల్‌డ్రిన్ ఒక రొట్టె ముక్క తీసుకుని దాని మీద జామ్‌ను రాయడానికి ప్రయత్నించడం అది తేలిపోతుండడం చూపించారు.

చంద్రగ్రహముపై ఆర్మ్‌స్ట్రాంగ్ ఆల్‌డ్రిన్‌లు ఈ ప్రదర్శన కొనసాగించవలసిందిగా కాలిన్స్‌ను కోరారు.

వ్యోమగాములు నౌకలోవుండగా మంచినీరు ఎలా త్రాగుతారో కాలిన్స్ ప్రదర్శించారు. మంచి నీరు గ్లాసులలో కాకుండా నీటి తుపాకి అనే సాధనంలో వుంటుంది. దీన్ని టవ్ మన్న శబ్దంతో ప్రేల్చినట్లు ఒక మీటనొక్కితే గొట్టం లోని నీరు ఒకధారగా గొంతులోకి వచ్చి పడుతుంది.

వ్యోమగాములకు టెలివిజన్ ద్వారా ప్రసా

(మిగతా 4 వ పేజీలో)

చంద్రునిపై ప్రకంపనాలు

హూస్టన్, జులై 23: అపోలో-11 వ్యోమగాముల చంద్రమండలంపై విడిచి వచ్చిన ప్రకంపనాలను రికార్డు చేసే పరికరం "సెస్మోమీటర్" కొన్ని ప్రకంపనాలను రికార్డు చేసిందని లోదసీ పరిశోధనా సంస్థ అధికారులు నిన్న తెలిపారు.

అయితే ఈ ప్రకంపనాలకు కారణాలు ఇంకా తెలియలేదు.

నిన్నటివరకు బాగా పనిచేసిన ఈ సిస్మోమీటర్ ఇక పని చేయకపోవచ్చునని అధికారులు అన్నారు. ఈ ఎలెక్ట్రానిక్ పరికరాన్ని పరిరక్షించే విభాగం సక్రమంగా పని చేయడం లేదు. దీనివల్ల ఈ సిస్మోమీటర్‌లో ఉష్ణోగ్రత క్రమక్రమంగా పెరుగుతున్నది.

శనివారం మధ్యాహ్నానికి చంద్రమండలం ఉపరితలంపై ఉష్ణోగ్రత 215 ఫారన్‌హిట్ డిగ్రీలకు పెరగగలదని, అప్పుడు ఇక ఈ పరికరం పని చేయకపోవచ్చునని ఒక అధికారి తన సందేహం వ్యక్తం చేశారు. చంద్రుని గురించి ఎక్కువ సమాచారం తెలుసుకోవాలని తపించిన శాస్త్రజ్ఞులకు ఇది నిరాశ కలిగించింది.

రష్యా చంద్రమండలానికి ప్రయోగించిన లూనా-15 చంద్రమండలంపై పడిన సంఘటనను ఈ పరికరం రికార్డు చేయలేదు.

మాస్కో, జులై 23: సోవియట్ యూనియన్ నిన్నరాత్రి మానవరహితమైన ఒక ఉపగ్రహాన్ని ప్రయోగించింది. దీని యాత్ర లక్ష్యమేమిటో తెలుపలేదు.

గత సంవత్సరంలో సోవియట్‌లు ప్రయోగించిన 20 కాస్మాస్ ఉపగ్రహాలు ప్రవేశించిన కక్ష్యలోకే ఇది కూడా ప్రయోగింపబడిం.

చంద్రోపరితలంపై దిగబెట్టి వచ్చిన అపోలో-11 చిహ్నం. అమెరికా జాతీయ చిహ్నమైన గరుడపక్షి, శాంతికి చిహ్నమైన ఆలివు, కొమ్మతో చంద్రగోళంపై వ్రాలుతున్న దృశ్యం. వెనుక భాగాన మెరుస్తున్న గోళాకారం భూమి.

రాడసీ పరిశోధన కర్మాగారం

అమెరికా 1972 లో కక్ష్యలో ప్రవేశపెట్టాలని సంకల్పం

హూస్టన్, జులై 23: అమెరికా 1972లో కక్ష్యలోకి లోదసీ పరిశోధనల కర్మాగారాన్ని పంపాలని తలపెట్టినట్టు లోదసీ పరిశోధనల సంస్థ నిన్న ఇక్కడ ప్రకటించింది.

'నాసా' సంస్థ ఒక ప్రకటన చేస్తూ, చంద్ర మండలంలోకి అపోలో వ్యోమ నౌకలను పంపడానికి ఉపయోగించిన శాట్రన్-5 రాకెట్ మూడవ దశను కక్ష్యలో తిరిగే పరిశోధనాగారం అమర్చేందుకు వినియోగించడం జరుగుతుందని తెలిపింది.

లోదసీ వాతావరణంలో మానవుని, శారీరక, మానసిక ప్రవర్తను గురించి ఇది పరిశీలిస్తుందని, గ్రహాంతర యాత్రలకు మానవుని శక్తి సామర్థ్యాలపై విపరమైన సమాచారం అంద జేయ గలదని అది తెలియ జేసింది.

ఈ లోదసీ పరిశోధనల కర్మాగారాన్ని భూమి కక్ష్యలో 200 నాటికల్ మైళ్ళ పరిధిలో పరిభ్రమించేందుకు వీలుగా ప్రయోగించడం జరుగుతుంది. అది ప్రయోగింపబడిన ఒక రోజుఅనంతరం దాని వెనుక ప్రయోగింపబడే మరొక చిన్న రాకెట్‌లో ముగ్గురు వ్యోమగాములు వెళ్లి, ఆ కర్మాగారంలో చేరుతారు.

1971లో కక్ష్యలో తిరిగే మొదటి పరిశోధనా కర్మాగారంగా చిన్నశాట్రన్-1బి. రాకెట్ రెండవ దశను వినియోగించాలన్న ప్రయత్నాన్ని విరమించుకుని, దాని స్థానంలో ఇపుడు ఈ పథకం తలపెట్టినట్లు లోదసీ సంస్థ వెల్లడించింది.

మొదటి పథకం కింద భూమి కక్ష్యను చేరడానికి చిన్న రాకెట్ దశను వినియోగించవలసి ఉంది. ఆ తర్వాత శాస్త్రీయ పరిశోధనల కర్మాగారంగానిని రూపొందించేందుకు వ్యోమగాములు వెళారి. మరొక శాట్రన్-1 బి రాకెట్‌లోనూ పరిశోధనాగారానికి కావలసిన కిలిస్కోపును వేరేపంపి, దానిని సంధించవేయాలి.

కాని రెండవ పథకం ప్రకారం శాట్రన్ 5 రాకెట్ అధికశక్తి కారణంగా కర్మాగారాన్ని పూర్తిగా భూమిపైనే సిద్ధంచేసి అపోలో టెలిస్కోపువుంటు కూడా దానిసాయంతో ప్రయోగించవీలవుతుంది. ఈ అపోలో టెలిస్కోపు మవుంట్ భూమి వాతావరణం అడ్డు లేకుండా స్వేచ్ఛగా సమాచారం పంప గలుగుతుంది.

మొదట్లో శాస్త్రజ్ఞులైన వ్యోమగాములు కక్ష్యలో పరిభ్రమించే లోదసీ పరిశోధనల కర్మాగారంలో 28 రోజులు గడుపుతారు. ఆ తర్వాతజరిపే యాత్రలు 56 రోజులు దాకా సాగుతాయి.

ఈ పరిశోధనా గారాన్ని శాట్రన్-5 రాకెట్ మూడవది ఎస్-ఐ విడిని కర్మిస్తారు. ఎస్-3 విడిని శాట్రన్ 1బి రాకెట్‌లో రెండవ దశగా ప్రయోగిస్తారు. ఇది 58.4 అడుగుల ఎత్తు 21.7 అడుగుల వ్యాసార్థంలో ఉంటుంది. ఇంధనం కాకా దీనిబరువు 23 వేల పౌన్లు ఉంటుంది.

10వేల క్యూబిక్ అడుగుల టాంక్‌లో ముగ్గురు వ్యోమగాములు నివాసానికి, పరిశోధనలకు తగిన సౌకర్యాలు అమరుస్తారు. అపోలో టెలిస్కోప్‌ను ముందు భాగంలో అమరుస్తారు.

నిర్మాణం పూర్తి అయిన పరిశోధనా కర్మాగారాన్ని అపోలో వ్యోమనౌక లేకుండా 282 అడుగుల ఎత్తు ఉండే పెద్ద రాకెట్ మొదట రెండు దశల పైభాగంలో ఉంచి ప్రయోగిస్తారు. ఒక రోజు తర్వాత వ్యోమగాములను పంపడం జరుగుతుంది. ఈ ప్రయోగానికి తేదీ ఇంకా నిర్ణయించలేదు.

సోవియట్ రోదసీ యాత్రలు

మాస్కో, జులై 23: చంద్ర మండలంపై మొదటిమానవుని దింపడంలో అమెరికన్లు విజయం సాధించినప్పటికీ ఇంకా మానవ సహితంగా లోదసీ యాత్రలు నిర్వహించాలని రష్యా తలపెట్టిందని సోవియట్ శాస్త్రజ్ఞుడొకరు చెప్పారు.

లినోయిడ్ షెడో నిన్న ప్రావదాలో ఒక వ్యాసం వ్రాస్తూ, మానవ సహితమైన లోదసీ యాత్రలతో సహా వివిధ రకాలుగా సోవియట్ అంతరిక్షపరిశోధనలు కొనసాగ గలవనితెలిపారు.

అమెరికన్ వ్యోమ గాములు చంద్ర మండలంపై అడుగు పెట్టడాన్ని చరిత్ర ప్రాధాన్యత గల అద్భుత సంఘటనగా ఆయన అభివర్ణించారు. అయితే అంతరిక్ష పరిశోధనలలో సాధించినఅద్భుతవిజయాలలో ఇది ఒక భాగంగ మాత్రమేనని, సిగతావాన్ని ముందుగా రష్యాసాధించారని ఆయన అన్నారు.

స్పుత్నిక్‌ను ముందు పంపినదీ, లోదసీలోకి మొదట మానవుని పంపినదీ, మొదట లోదసీలో నడవినదీ, చంద్ర మండలంపైపుకక్షగ్రహంపైపు,అంగారకగ్రహంపైపు మొదట మానవ రహితమైన వ్యోమ నౌకలు ప్రయోగించినదీ రష్యాస్లేనని ఆయన వివరించారు.

రాష్ట్ర మంత్రుల శాఖల కేటాయింపు: నేడు ప్రకటన

జలగం వెంగళరావుకు హోం, విజయభాస్కర్ రెడ్డికి ఆర్థికశాఖ అప్పగించే సూచన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జులై 23: రాష్ట్ర మంత్రుల శాఖల కేటాయింపు రేపు ఉదయం ప్రకటింపబడుతుంది.

ముఖ్యమంత్రి తమ సహచరులతో శాఖల కేటాయింపును గురించి చర్చలు జరిపారు. ఈ క్రింది విధంగా శాఖల కేటాయింపు ఉంటుందని తెలుస్తోంది.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి- సాధారణ పరిపాలనా శాఖ.

ఉపముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు- రహస్యాలు, భవనాలు, ప్రణాళికాశాఖలు.

శ్రీ పి. తిమ్మారెడ్డి- వ్యవసాయం, పుర సరఫరా.

శ్రీ తోట రామస్వామి- రెవిన్యూ

శ్రీ పి.వి. నరసింహారావు- విద్యాశాఖ

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి- ఆర్థికశాఖ.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు- పుర పాలక శాఖ.

శ్రీ రుద్రరాజు రామలింగరాజు- దేవాదాయ శాఖ.

శ్రీ కీలం సిద్ధారెడ్డి- మేజర్ ఇరిగేషన్.

శ్రీ జలగం వెంగళరావు- హోంశాఖ పోలీసు

శ్రీ అక్కిరాజు రామయ్యపేరావు- విద్య

సంబంధ శాఖ

డాక్టర్ ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య- రవాణా శాఖ.

శ్రీ రోండా నారపరెడ్డి- చిన్న నీటి వనరులు.

అడవుల శాఖ ఆంధ్రప్రాంతం వారికి, ఎక్సయిజ్ శాఖ తెలంగాణాలో ఒక మంత్రికి ఇస్తారని తెలుస్తోంది. చిన్న పరిశ్రమలు, వ్యవసాయపారిశ్రామిక సంస్థలలో శ్రీ వి. పురుషోత్తమరెడ్డికి ఒక శాఖ, రామచంద్ర రావుకల్యాణికి ఒక శాఖ ఇస్తారని తెలుస్తోంది.

రాష్ట్రపతి పదవి

సి. డి. దేశముఖ్ నామినేషన్ దాఖలు

న్యూఢిల్లీ, జులై 23: రాష్ట్రపతి పదవికి 1967 ఎన్నికలలో పోటీ చేయడానికి మాజీ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నామినేషను పత్రాలను నేడు రిటర్నింగ్ అధికారి వద్ద దాఖలు చేశారు.

"జీవరాశిగల గ్రహాలకు మానవుని యాత్ర సాధ్యం"

వాషింగ్టన్, జులై 23: క్రీ. శ. 2000 సం. నాటికి యీ భూమండల వాసులు ప్రాణిపోట గల యితర దూర ప్రపంచాల తీరాలు చేరి తిరిగి రాగల అవకాశాలు వుండగలవని అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ అభిప్రాయపడుతున్నారు. అయితే యీ జీవరాశి గల మరో గ్రహోపరితలం అంగారకుడా? శుక్రుడా? అన్నది చెప్పలేమని" యిక్కడ నిన్న విశేష విద్యార్థుల సమావేశం ఒక దాంట్లో మాట్లాడుతూ శ్రీ నిక్సన్ అన్నారు.

అమెరికా చేస్తున్న లోదసీయాన కృషిలో అన్ని దేశాలు సహకరించాలని ఆయన అన్నారు.

టెలివిజన్ పై మానవుడు తొలి సారి చంద్రుడలోకంలో అడుగులు వేస్తున్నప్పుడు చూసి, యిది ఆకాశవాణిలో ఆలోచించవలసిన సమయం అని తాను నిశ్చయించుకున్నామని లోదసీలో యింతటి మహత్తర విషయాలను సాధించగలిగినప్పుడు భూమి పైనూడా మహత్తర కార్యాలను చేయగలమని అనుకుంటున్నామని, చేయగలమని శ్రీ నిక్సన్ ఉద్ఘాటించారు. అమెరికన్ స్కాలర్ షిప్‌లపై ఒక ఏడాది విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన విదేశ విద్యార్థులతో మాట్లాడుతూ, "చంద్రమండలంపై అమెరికన్‌లు దిగటం ఒక సామూహిక కృత్యమే గాని ఒక చందయాత్ర కాదని పరిశోధనలే గాని ఆక్రమణ కాదని యానత్తు మానవ లోకం తరపున జరిగిందని పేర్కొన్నారు.

అయితే తాను వివరించినట్లు సగం ప్రపంచం యీ మహత్తర కార్యక్రమం దృశ్యాలను చూడ లేదే అన్నది మాత్రమేనని ఆయన అన్నారు. సోవియట్ వర్గంలోనే ఆయన, రష్యనులు వాలామంచివాళ్లు చైనీయులూ అంతే" నన్నారు.

బ్యాంకుల జాతీయం బిల్లుపై లోక్‌సభలో వాగ్వివాదం

వెంటనే తేవాలని వామ పక్షాల వాదం: సుప్రీంకోర్టు తీర్పు వరకు ఆగాలని స్వతంత్ర, జన సంఘ్ సభ్యుల ప్రతివాదం

న్యూఢిల్లీ, జులై 23: ప్రధాన బ్యాంకులను జాతీయకరణకు సంబంధించిన ఆర్డినెన్సు స్థానే బిల్లును తీసుకు రావడంలో జరుగుతున్న "ఆలస్యం"పై నేడు లోక్‌సభలో కొద్ది సేపు గందరగోళం జరిగింది.

ఇక ఎలాంటి ఆలస్యమూ లేకుండా బిల్లును ప్రతిపాదించాలని వామపక్ష సభ్యులు కోరారు. మొదట శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి. మాట్లాడుతూ జాతీయకరణను ఆర్థిక చర్యకన్నా రాజకీయ చర్యగా అనుమానించవలసివస్తున్నదన్నారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన పాక్షిక "స్టే" వల్ల పార్లమెంటు శాసనం చేయడానికి అభ్యంతరమేమీ లేదన్నారు. పార్లమెంటు నలభై గంటలలో సమావేశం కానున్న తరుణంలో ఆర్డినెన్సును జారీ చేసిన ప్రధాని, పార్లమెంటు సమావేశమై రెండురోజులు అయినా బిల్లును తేలేదని శ్రీ లిమాటే అన్నారు.

బిల్లును వెంటనే తీసుకు రావాలని ఎస్. ఎస్. పి., కమ్యూనిస్టు పార్టీల సభ్యులు- ముఖ్యంగా శ్రీ మధులిమాయే, శ్రీ ఎన్. ఎం. బెనర్జీ, శ్రీ ఆనంద నంబియార్, శ్రీ పి. రామమూర్తి—కోరారు.

ఆర్డినెన్సుపై సుప్రీం కోర్టు స్టే వల్ల ఏర్పడిన పరిస్థితిని ప్రభుత్వం ఇదివరకే గమనించిందనీ, బిల్లు తయారు కాగానే సభలో ప్రతిపాదించడం జరుగుతుందనీ ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ పి. సి. సేఠీ ప్రకటించడంపై సభ్యులు బిల్లు వెంటనే తేవాలని కోరారు.

ఈ వాదనను శ్రీ మసాని (స్వతంత్ర), శ్రీ వాజపాయ్ (జ. సం) వ్యతిరేకిస్తూ, జాతీయకరణ అంతా కోర్టు తిక్కారం క్రిందికి రాగలదన్నారు.

కోర్టు తిక్కారం క్రిందికి వచ్చే విషయంపై సభవారు గతంలో శాసనం చేయడానికి ప్రయత్నించిన సంఘటన ఒక్కటి కూడా లేదనీ, ఈ సాంప్రదాయాన్ని ఖండిస్తే విడనాడతారానీ శ్రీ మసానీ వాదిస్తూండగా, ఆయనను కూర్చోవలసిందని శ్రీ బెనర్జీ, శ్రీ పెర్నాండెజ్ ప్రభృతులు కేకలు పెట్టారు.

శ్రీ మసానీ ప్రసంగిస్తూ, పార్లమెంటు సమావేశానికి ముందు రాజ్యాంగం యొక్క ఉద్దేశానికి వ్యతిరేకంగా ఆర్డినెన్సు జారీ అయిన తీరును గురించి మాత్రమే కాక, బ్యాంకుల జాతీయకరణ వెల్లుతుందా, వెల్లదా అ. విషయాన్ని గురించి కూడా సుప్రీం కోర్టు పరిశీలిస్తున్నదన్నారు.

అంత ఉప సభాపతి శ్రీ భాదిల్కర్ మాట్లాడుతూ, ఈ విషయంలో సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయంలోని కొంతభాగం ఈ సభను పూర్తిగా స్తంభింపచేస్తుందని అర్థమౌ అని శ్రీ మసానీని ప్రశ్నించారు. ఆయనే సమాధానమిస్తూ, ఇది శాసనంచేసే అధికారానికి సంబంధించిన సంగతి అన్నారు. ఈ విషయంపై సుప్రీం కోర్టు నిర్ణయం తీసుకున్న తర్వాత, సభవారు శాసనం చేయవచ్చునన్నారు.

శ్రీ మసానీ జవాబిస్తూ, తన నిధానాన్ని నిర్ణయించుకునే హక్కు సభకు ఉన్నదని అంగీకరించారు. కాని సుప్రీం కోర్టును ఈ సభ ఎప్పుడయినా ఆగౌరవంగా చూసిందా అని అడిగారు. సుప్రీంకోర్టు తీర్పు రాకుండానే యీ బిల్లు తీసుకురావాలని ప్రభుత్వానికి సలహా ఇవ్వడం సంచిది కాదన్నారు.

శ్రీ వాజపాయీ మాట్లాడుతూ, సుప్రీం కోర్టు స్టే కారణంగా ఆర్డినెన్సును రద్దు చేయడం జరగలేదన్నారు. ఆర్డినెన్సును జారీ చేయడంలో ప్రభుత్వం తొందరపాటుగా వ్యవహరించిందనీ, బిల్లును లేవడంలో కూడ సరళ తొందర పడరాదనీ ఆయన అన్నారు.

—:o:—

విచిత్ర ధ్వనులు: వింత స్వరాలు

హూస్టన్, జులై 23: చంద్ర మండలం నుంచి భూమండలానికి విజయవంతంగా తిరిగి వస్తున్న అపోలో-11 అంతరిక్షనౌకనుంచి ఇక్కడి ప్రయోగ కేంద్రానికి నిన్న రాత్రి రణగొణ ధ్వనులు శరవరంగా వచ్చాయని ప్రయోగ కేంద్రం అధికారులు తెలియజేశారు.

ఈ ధ్వనులు యుద్ధ సన్నద్ధులైన వెయ్యి మంది 'రెడ్‌ఇండియన్లు ఒకేసారిగా చేసిన కేకలవలెనూ, భూతం నవ్వులవలెనూ తలపించాయని ఈ అధికారులు అన్నారు. ఆ సమయంలో 'అపోలో-11' వ్యోమనౌక భూమికి 160వేల మైళ్ళ దూరంలో వున్నది.

హూస్టన్ ప్రయోగ కేంద్రం అధికారులు, వ్యోమనౌకలోని వారితో ఇలా అన్నారు:

"నౌకలో మీతోపాటు ఇంకెవరూ లేరు కదా?"

కొన్ని గంటల అనంతరం ప్రయోగ కేంద్రానికి వినవచ్చిన ధ్వనులు ఏమిటో ఎవరూ నిర్ధారించలేక పోయారు.

'అపోలో-11' తిరుగుప్రయాణములో జరిగిన విచిత్ర ఘటనల్లో ఇదే.

ఈ విచిత్ర ధ్వనులు భూమిపై గల రెండు కేంద్రాలలో వినవచ్చినవని హూస్టన్ కేంద్రం ప్రతినిధి ఒకరు చెప్పారు.

తెలంగాణాలో మామూలు స్థితికి రాష్ట్ర మంత్రివర్గం కృషి

దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ ఆశాభావం

న్యూఢిల్లీ, జులై 23: తెలంగాణాలో మామూలు పరిస్థితులు నెలకొనడానికి, పరిష్కారానికి తగిన వాతావరణం ఏర్పరచడానికి ఆంధ్రప్రదేశ్‌లోని కొత్త మంత్రివర్గం, సంబంధంగల తదితరులు తగిన కృషి చేయగలరన్న ఆశాభావాన్ని దేశీయాంగమంత్రి శ్రీ వై.బి. చవాన్ రాజ్యసభలో లిఖితపూర్వకమైన సమాధానంలో వ్యక్తం చేశారు.

శ్రీ అర్జున్ అరోరా తదితరులకు సమాధానం చెబుతూ జూన్, ఏడు, ఎనిమిదిలలో తాను హైదరాబాద్ వెళ్లడం, తెలంగాణ సమస్యపై ఢిల్లీలో తదుపరి జరిగిన చర్చలను ఆయన ప్రస్తావించారు. తెలంగాణ సమస్యకు అంగీకారయోగ్యమైన పరిష్కారం కోసం మన కృషిని కొనసాగిస్తామన్నారు.

తెలంగాణా ఎన్.జి.ఒ.లు సమ్మె సరమించుకొన్నందుకు తద్వారా మామూలు పరిస్థితులు రావడానికి దోహదం చేసినందుకు మన సంతృప్తిని వ్యక్తపరిచారు.

తెలంగాణా ప్రాంతానికి చెందినవారికి అనుకూలంగా ప్రభుత్వోద్యోగాల విషయంలో రాజ్యాంగబద్ధమైన రక్షణ సమస్యపై న్యాయవేత్తల సంఘం నివేదిక సమర్పించింది. ఆనివేదిక పరిశీలనలో ఉంది.

మిగులు నిధులు నిర్ణయించవలసిన భార్గవ సంఘం తన నివేదికను 69 అనుబంధాలకు సమర్పించగలదని భావిస్తున్నారు.

తెలంగాణా అభివృద్ధి ఉన్నతాధికార సంఘం హైదరాబాద్‌లో జూన్ 26న జరిపిన మొదటి సమావేశాన్ని శ్రీ చవాన్ ప్రస్తావించారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, సాధారణ కాలకు సంబంధించిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల విభజనలు కేంద్ర రాష్ట్ర సలహా సంఘాలు పరిశీలిస్తున్నాయి అన్నారు.

పాక్‌కు రష్యా టాంకులు

న్యూఢిల్లీ, జులై 23: గత ఆరు మాసాలలోను సోవియట్ యూనియన్ నుంచి పాకిస్తాన్‌కు 130 ఎం.ఎం. తుపాకులు, హెలికాప్టర్లు, రాడార్ సెట్లు, మందుగుండు సామగ్రితోపాటు 100 టి-55 టాంకులు అందినవని రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిచ్చారు.

ఇటీవల పాకిస్తాన్‌కు అమెరికా మారణాయుధాల సప్లయి నిలిపివేసినట్లు తాజా సమాచారం ఏదీ ప్రభుత్వానికి అందలేదన్నారు.

— — —:o:— — —

బ్యాంకుల జాతీయం బిల్లు

లోక్‌సభలో శుక్రవారంనాడు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జులై 23: 14 బ్యాంకులను జాతీయం చేస్తూ గత శనివారంనాడు జారీ అయిన ఆర్డినెన్సు స్థానే ప్రవేశపెట్టిన బిల్లు ముసాయిదాను కేంద్ర మంత్రివర్గం నేడు ఆమోదించినట్లు తెలిసింది.

ఈ బిల్లును లోక్‌సభలో శుక్రవారంనాడు ప్రవేశపెట్టగలరనీ, శనివారంనాడు చర్చకు రాగలదనీ తెలుస్తున్నారు.

న్యాయశాఖమంత్రి శ్రీ గోవిందమీనన్ ఈ బిల్లును నడిపిస్తారు.

అంగారక గహానికి వెళ్లే 'అణు రాకెట్ ఇంజన్'

పిట్స్‌బర్గ్, పెన్సిల్వేనియా, జులై 23: మానవుడు 1977 లో అంగారక గ్రహానికి వెళ్లగల 'అణు రాకెట్ ఇంజన్'ను తాము అప్పుడు తయారు చేస్తున్నామని ఇక్కడి 'వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్' డైరెక్టర్ రాక్టర్ హాక్ హెచ్. ఎల్మన్ నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ ఎలక్ట్రిక్ కంపెనీ పిట్స్‌బర్గ్ సమీపంలో వున్నది. ఈ కంపెనీవారే 'అపోలో-11' రాకెట్ ఇంజన్‌ను తయారు చేశారు.

తాము తయారు చేస్తున్న కొత్త ఇంజన్, అపోలో రాకెట్‌లోని రసాయన ప్రక్రియ గల ఇంజన్‌కు రెండు రెట్లు శక్తితో పని చేయగలదని, ఈ కొత్త ఇంజన్ గల వ్యోమ నౌకలో చంద్ర మండలానికి వెడిలే వ్యోమగాములు 25 వేల పౌన్ల బరువుగల రాళ్ళను, మట్టిని తిరిగి తీసుకు రాగలరని, ఇంతేగాక వ్యోమగాములు చంద్రోపరితలం మీద వంద రోజులు వుండవచ్చునని డాక్టర్ హాస్మన్ వివరించారు.

ఈయన నిన్న ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ ఇంకా యిలా చెప్పారు.

'అణురాకెట్ ఇంజన్' మేజు బల్ల పరిమాణంలో వుంటుంది. 'హోవర్ క్రాఫ్' కు వున్నంత శక్తిని కలిగి వుంటుంది. జాతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ, అణుశక్తి సంస్థలు కలసి 150 కోట్ల డాలర్ల ఖర్చుతో ఈ ఇంజన్‌ను తయారు చేస్తున్నవని. అది 1977 నాటికి అంగారక గ్రహానికి ప్రయాణమై వెళ్ళడానికి సిద్ధంగా వుంటుంది.

ఆ నాటికి అంగారక గ్రహానికి వెళ్ళడమనేది పెద్ద సమస్య కాకపోవచ్చు. మన జాతీయలక్ష్యం పై ఈ కార్యక్రమం ఆధారపడి వుంటుంది. బహుశా 1980 లో అమెరికన్లు అంగారక గ్రహానికి ప్రయాణం కట్టవచ్చు.

వేలము ఆమ్మకము

వసికిరనివిగ త్రవ పివెయబడి ఫోర్డు, బెంజి, కామెట్‌బస్సులు 11 స్సు, ఫోర్డు లారీ 1 టిప్పీ తమిళనాడు ట్రాన్సుపోర్టు సెంట్రల్ వర్క్సుపెపు, క్రింపేట యందు 31-7-69 తేదీన ఉ॥ 10 గంటలకు చంద్రమణ్ణ ఈకంపెనీ, మద్రాస్-1 వారిచే బహిరంగ వేలములో విక్రయింప బడును. ఫోన్: 21276.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ అపరేటివ్స్ ఎర్నాకులం, కొచ్చిన్-16

సవరణ

తేది 13-7-69 ఆంధ్రపత్రిక యందు తీరమునకు చేర్చబడిన చేపల కొనుగోలుకై davp 537(80)/69 నెంబరు క్రింద చేయబడిన ప్రకటనలో టెండరు దాఖలుచేయవలసిన టెండర్లు అందుకొనబడు ఆఖరి తేదీని యీ ప్రకటన ద్వారా 30-7-69 సాయి 3 గంటల వరకు పొడిగించడమైనది.

davp 537(89)/69

WANTED

వెల 1కి 130/- రూ. మండి180/-రూ. వరకు తేలముగల అగ్రికల్చర్ ఫీల్డుమ్యాన్ II గ్రేడు, లేక ట్రాక్టర్ యిన్‌స్ట్రక్టర్ ఉద్యోగము నకు శిక్షణ పొందే నిమిత్తము ఆంధ్ర గవర్నమెంటు జరుపు పరీక్షలకు విద్యార్హత 8వ క్లాసు పాస్ లేక S. S. L. C., మెట్రిక్యులేషన్ ఫెయిల్ అయినవారు లోయర్ గ్రేడుకు S. S. L. C., మెట్రిక్యులేషన్ పాస్ లేక P. U. C. ఫెయిల్ అయినవారు హైయర్ గ్రేడుకు శిక్షణపొందునిమిత్తం అభ్యర్థులను మండి దరఖాస్తులు కోరబడుచున్నవి. తెలుగు మరియు ఇంగ్లీషు భాషలందు శిక్షణ యివ్వబడును. ఉద్యోగము గ్యారంటీ. హాస్టలు మరియు మెరిట్ స్కాలర్ షిప్‌యొక్క అనుకూలములు గలవు. ట్రయినింగు కాలము 6నెలలు. ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్‌లకు రు. 1/- M.O. పంపగలరు. Correspondent, S.C.E. College, Bellary, Registered by the Government, Phone: 507.

మైసూరు ప్రభుత్వం

స్టోర్సు కొనుగోలు శాఖ

నోటీసు

ఎన్‌క్వయిరీ నెం. P8/117/ జూలై 1969

వాటర్ బెయిల్ రికార్డర్ మరియు వాటర్ బెయిల్ ఫిడేలేటరు సప్లయి చేయుటకై తేది 20-8-69 సాయి 4 గంటలవరకు పీల్డు టెండరు డైరెక్టర్, స్టోర్స్‌పర్చేస్ డిపార్టుమెంటు వారిచే అందుకొనబడును.

టెండర్లు పెట్టదలచినవారు దరఖాస్తు చేసి, డైరెక్టర్ స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు వారినుండి, టెండర్లు దాఖలుచేయుటకు అవసరమైన టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు దరఖాస్తులో రూపాయిగా రు. 3 (మూడు రూపాయిలు మాత్రం) పంపవలెను. ఈ డబ్బు టెండరు ఫారముల పెట్టు 1కి నిర్ణయింపబడిన ఖరీదు. ఇది తిరుగ ఇయరాదు. టెండరు ఫారములు తేది 18-8-69 సాయి 2 గంటలవరకు విక్రయింపబడును.

టెక్నికల్ బిడ్డులు పోస్టే జిస్ట్రాంపులు టెండరు ఫారము ఖరీదు క్రింద అంగీకరింపబడవు. మరియు ఫారములు వి. పి. పి గా పంపబడవు.

వి. ఆర్. రంగస్వామయ్య

ఫార్ డైరెక్టర్,

స్టోర్సు పర్చేస్ డిపార్టుమెంటు,

బెంగుళూరు-1.

శ్రీ మోహన్ డిక్షనరి

ఇంగ్లీషు—తెలుగు 572 పేజీలు కండిషన్ పైజాపుల్ క్యాలికో వెల రు: 2-25

శ్రీ మోహన్ ప్యాస్ "కీ" లు

3వ నుండి 10వ తరగతి వరకు అన్ని సబ్జక్టులకు లభించును.

3వ తరగతి రు. 1-25

4వ తరగతి రు. 1-50

5వ తరగతి రు. 2-00

—: ముఖ్య గమనిక :—

లెక్కలకు కూడా మోహన్ ప్యాస్ "కీ"లు లభించును. 7, 8, 9, 10 తరగతులకు శ్రీ మోహన్ టెస్టు పేపర్సు కూడా కలవు

శ్రీ మోహన్ వ్యాకరణ మందారము

8, 9, 10 తరగతులకు, వ్యాకరణం ఛందస్సు అలంకారాలతో సహా

శ్రీ మోహన్ బుక్ డిపో,

సామారంగం చౌకు, విజయవాడ-1

టెక్నికల్ ట్రైనింగు

ఈ కాలేజ్ Govt. Regd. Authorisation పొందియున్నది. అసిస్టెంటు స్టేషనుమాస్టర్లు, పోస్టాఫీసు ఆపరేటర్లు, టెలిగ్రఫిస్టులు, సిగ్నల్సు, వైర్‌లెస్ ఆపరేటర్లు ఉద్యోగములకు బయినింగు పొందుటకు P. U. C. S.S.L.C H.S.C & MATRIC (Passed or failed) వారు 1కి రా: MO పంపిన బడ్డమనుకు ప్రాస్పెక్టస్ పంపబడును స్కాలర్ షిప్పుకూడ గ్రాంటు చేయబడినది. Principal, B, T. & T. T. College, Guntur-2 (Govt Regd.)

ది పాలకొల్లు కోఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ యిండస్ట్రియల్ సొసైటీ లి॥ పూలపల్లి, పశ్చిమ గోదావరి జిల్లా

పంచదార ఫ్యాక్టరీ

ప్రకటన

పై సొసైటీ వారి పంచదార ఫ్యాక్టరీ ఆవరణలో 1968-69 సీజను తాలూకు సుమారు 10,000 టన్నుల చెరుకు పిప్పి నిలవ యున్నది. ఇది వంట చెరకు గాను, ఇటుక కాల్చుటకు, కండసారి పంచదార ఫ్యాక్టరీలకు, రైసు మిల్లులకు, కాగితపు పరిశ్రమలకు ఉపయోగించవచ్చును. ఈ చెరుకు పిప్పి కావలసిన వారు మా ఫ్యాక్టరీ నుండి అనుమతి మీద ఉచితముగా తీసుకొని వెళ్లవచ్చును.

సం.) వై. రామమూర్తి

మేనేజింగ్ డైరెక్టరు

పూలపల్లి, 19-7-69.

కావలెను

నెలకురూ:135 నుండి 200 వరకు జీతముపై, హైస్కూళ్ళయందు టీచర్లుగను, ఫీల్డుమన్ (2వ గ్రేడు గను) జూనియర్ తెలుగుపండితులుగను పనిచేయుటకై, ఆంధ్రప్రభుత్వముచే నిర్వహింపబడుఅగ్రికల్చరల్ టెక్నికల్ మరియు తెలుగు కోర్సులకు శిక్షణ పొందే నిమిత్తం S.S.L.C. లేక 10వ తరగతి పాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు విజయవాడ, హైదరాబాద్, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్టణము, నర్సారావుపేట, గుంటూరు, బాపట్ల, రేపల్లె, కర్నూలు కేంద్రములలోచదువు చదవదలంచుకొన్నవారినుండి దరఖాస్తులు కోరబడు చున్నవి. శిక్షణకాలమునులు మాత్రము. హాస్టలు వసతులు, మెరిట్ షాలర్‌షిప్పులు ఉండును. నోటు: S.S.L.C. లేక మెట్రిక్, 10వతరగతిపాసైనవారు హైయర్‌క్లాసులకు చేర్చుకొనబడుదురు. స్త్రీలకు ప్రత్యేక సదుపాయములుకలవు. పూర్తి వివరాలకు ధరఖాస్తు ఫారమునకు హెడ్డాఫీసునకురూ:1-00 M.O చెల్లించి పొందవచ్చును. సూపరింటెండెంటు ఎస్.వి. అగ్రికల్చరల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, సత్యనారాయణపురం, విజయవాడ-3

పార్లమెంటుకు, న్యాయస్థానానికి మళ్లీ సంఘర్షణ వచ్చే సూచన

లోక్‌సభలో చేసిన ప్రసంగాలపై ఢిల్లీ హైకోర్టులో దావా వేసిన ఫలితం

న్యూఢిల్లీ, జులై 23: గత ఏప్రిల్ 2వ తేదీన లోక్‌సభలో చేసిన కొన్ని ప్రకటనలపై ఢిల్లీ హైకోర్టులో నష్ట పరిహారానికి దావా వేసిన శ్రీ తేజకిరన్ ప్రభృతులపై సభా హక్కుల తీర్మానాన్ని నిన్న లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. కె. పి. సాల్వే తెచ్చారు. దీనితోమరల శాసనసభకు న్యాయస్థానానికి మధ్య సంఘర్షణ ఏర్పడింది.

సభలో గందరగోళం మధ్య అరగంటసేపు చర్చ జరిగిన తర్వాత కోర్టులో దావా పై తీర్పు వచ్చే వరకు యీ తీర్మానం ఉంటుందని ఉపసభాపతి శ్రీ భాదిల్కర్ తీర్పు ఇచ్చారు.

ఒక పరిస్థితిలో న్యాయశాఖా మంత్రి శ్రీ గోవిందమేనన్ మాట్లాడుతూ యీ విషయం సభా హక్కులకు సభ్యుల, సభాపతి హక్కులకు సంబంధించినది కావడం వల్ల యిది తీవ్రమైన విషయమేనన్న సభ్యుల భావంతో తాము ఏకీభవిస్తున్నామని చెప్పారు. హక్కులను గురించి రాజ్యాంగం 105(2) అధికరణ చాల స్పష్టంగా ఉంది. దావాను వెంటనే డిస్మిస్ చేయవలసి ఉన్నదన్న శ్రీ సాల్వే వాదంతోతాము ఏకీభవిస్తున్నామన్నారు.

దావా వేసిన వారు సభా హక్కులకు భంగం కలిగించారన్న విషయంలో కూడా తమకు అనుమానం లేదన్నారు. దావాను తక్షణమే కొట్టి వేయాలని చెప్పవలసిన విధి ప్రతివాదుల పై ఉంది. ఈ విషయం 105 (2) అధికరణ క్రిందికి వస్తుంది. కాబట్టి యీ కేసును వెంటనే కొట్టి వేయాలని కోర్టుకు ప్రభుత్వం చెప్పవలసిందన్నారు.

హక్కుల సంఘం గాని, సభగాని వాదులను సరిదిద్దగలదన్నారు. కోర్టులో దావా పూర్తి అయిన తర్వాత, యీ విషయాన్ని పరిశీలించవలసి ఉన్నదన్నారు.

అంతకు ముందు ఉపసభాపతి మాట్లాడుతూ, ఢిల్లీ కోర్టులో పోజరు కావలసినదిగా మాజీ సభాపతి శ్రీ సంజీవరెడ్డికి జూన్ 22న ఒక నోటీసు అందినదని చెప్పారు. నలుగురు సభ్యులు ఎస్. కె. పి. సాల్వే, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ శంకరానంద్, శ్రీ వై. బి. చవాన్‌లకు కూడా యిదే రకమైన నోటీసులు అందాయన్నారు.

కోర్టులో వేసిన దరఖాస్తులోని అంశాలను శ్రీ సాల్వే ఉదహరిస్తూ, సభ్యులకు వాదులకు ఉద్దేశాలు ఆరోపించారనీ, యీ లా చేయడం తీవ్రమైన నేరమనీ అన్నారు.

పార్లమెంటు చరిత్రలో ఇంతవరకు పార్లమెంటు పైన, సభ్యుల పైన యిలాంటి దాడి జరగలేదన్నారు.

ఈ తీర్మానం పై చర్చ లేకుండానే నేరుగా హక్కుల సంఘానికి పంపాలని స్వతంత్ర జనసంఘ పార్టీల సభ్యులు— ముఖ్యంగా శ్రీ సలూమోడి, బల్‌రాజ్‌మాదోక్‌లు సూచించారు.

సభాపతికి సంబంధించినంతవరకు నోటీసును పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని, ఇదివరలో యిలాంటి సంఘటన జరిగిందనీ ఉపసభాపతి చెప్పారు.

శ్రీ రణదీర్‌సింగ్ (కాం) మాట్లాడుతూ సభా హక్కుల ఉల్లంఘనను న్యాయమూర్తి పాత్రపోషించినట్లు కదా అని అడిగారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ మాట్లాడుతూ యీ విషయం పై త్వరితంగా నిర్ణయం తీసికోవాలని, శ్రీ సంజీవరెడ్డి పై కొన్ని ఆరోపణలు ఉన్నందున యిది రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికను దెబ్బతీయవచ్చునని అన్నారు. శ్రీ బెనర్జీవాదనకు సభ్యులంతా నవ్వారు. సభాపతిగా శ్రీ సంజీవరెడ్డి రాజీనామా యిచ్చి తప్పించుకున్నారు కాబట్టి, యీ కేసును గురించి తాము ఎక్కువ ఆందోళన చెందుతున్నామన్నారు

రేవు కాలం తరువాయి

త్వం మూడు రకాల విమానాలను కొనుగోలు చేయాలి అనుకుంటున్నది. డి 9, బోయింగ్ 737, టి.యు—154 రకాలను ప్రభుత్వం కొనుగోలు చేద్దామను కొంటున్నది. అయితే ఇండియన్ ఏర్‌లైన్స్ వారు టి.యు. 154 (రష్యా విమానం 150 మందికి సదుపాయం గలది) అవసరం లేదనే అభిప్రాయం కలిగి ఉన్నారు.

ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ శ్రీ కరణ్‌సింగ్ టి.యు.—154 విమానాన్ని ఇటీవల ఏ విధంగా పనిచేయగలదో తెలుసుకొనగోరే నిమిత్తం నడిపి చూడటం జరిగింది అని, డి.సి. 9 బోయింగ్ 737 విమానాలు అప్పుడే వాణిజ్య యానానికి నియోగమవుతున్నాయని, ఈ రెండు రకాల విమానాల విషయంలో జులై 31, 1969 నాటికి ఆర్డర్‌లు పంపకపోతే వాటి ధరలు పెరిగిపోయి అమలులోకి రాగలవని ఆ కారణంగానే ప్రభుత్వం వీటి కొనుగోలు విషయమై తొందరపడుతున్నది అని అన్నారు.

ఈ లేఖ ఇండియన్ కంపెనీ యొక్క ప్రతినిధి వ్రాశారని పేర్కొనబడుతున్నది. అయితే ఈ ప్రతినిధి ఇట్టి లేఖ వ్రాయలేదని ఆరోపణ తిరస్కరించారని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. దాని దర్యాప్తు కొనసాగుతున్నదనికూడా ఆయన చెప్పారు.

శ్రీయుతులు చంద్రశేఖర్, మధుదండవతే యాలు ఈ విషయాన్ని మంత్రి చాలా లేలిన విషయంగా కన్పిస్తున్నారు అని ఆరోపించారు. ఈ లేఖ వ్రాయబడిన వ్యక్తిని కటినమైన శిక్ష తీసుకోవాలి అన్నారు. శ్రీ చంద్రశేఖర్ తాను ఈ లేఖ నిజాలు తెలిసి తాము సమ్ముతున్నాం కనుక సభలో దమనకాండకి అదుపతి ఇవ్వాలి అన్నారు.

బాంకాక్, జులై 23: థాయ్‌లండ్ ప్రభుత్వం ఆహ్వానంపై భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెలలో చివరలో థాయ్‌లండ్‌లో అధికారికపర్యటన చేయనున్నారని భారత రాయబార కార్యాలయం ప్రతినిధి నేడు తెలిపారు.

పత్తి వస్త్రములపై దిగుమతి సుంకం

1972 నుండి అమలుకు బ్రిటన్ నిర్ణయం

లండన్, జులై 23: 1972 జనవరి 1వ తేదీ నుండి కామన్వెల్త్ దేశాలనుండి దిగుమతి చేసుకున్న నూలు, వస్త్రాలపై సుంకం విధించాలని బ్రిటన్ వాణిజ్యమంత్రి శ్రీ ఆంతోనికుస్‌లాండ్ నిన్న కామన్స్‌సభలో ప్రకటించారు. ప్రస్తుతం అమలులోఉన్న స్వచ్ఛంద నిర్ణయం కోటాల పద్ధతి మారుగా సుంకం విధించవలసి వస్తుంది. బ్రిటన్ చర్య ప్రధానం భారత్, పాకిస్తాన్, హాంకాంగ్ సరుకులపై పడ తుంది.

లను కోరినట్లు సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఫెర్నాండెజ్ నేడు పి. టి. ఐ. విలేఖరికి తెలిపారు.

ఆ తరువాత అక్టోబరులో గాని, నవంబర్ మొదటి వారంలో గాని పార్టీ జాతీయ సంఘం సమావేశమై పార్టీ రాష్ట్ర, జిల్లా శాసన సభ విభాగాల నుండి అందిన అభిప్రాయాలను సమీక్షించి, శిబిరంలో తయారు చేసిన విధానాలపై తుది నిర్ణయాన్ని తీసుకొంటుంది అని ఆయన అన్నారు. వివిధ విభాగాలు చేసిన సూచనల ప్రకారం అవసరమైతే కొన్ని నిర్ణయాలు జరుగుతాయి అని కూడా శ్రీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు.

ప్రజలకు రాజకీయ బోధన గరవటానికీ, ఆర్థిక రాజకీయ సమస్యలు గల స్థానిక సమస్యలలో ప్రజా పోరాటం నిర్వహించటానికీ అనుగుణంగా ఎన్నుకొనబడిన 200 ప్రాంతాలలో ప్రాథమిక దళాలను ఏర్పాటు చేయాలన్నది పాట్నారీబాగ్ శిబిరంలో ఎస్. ఎస్. పి. చేసిన నిర్ణయాలలో ముఖ్యమైనది. ఈ కార్యక్రమంలో సంపాదించిన అనుభవాన్ని పురస్కరించుకుని పార్టీని విస్తృత వర్చటానికీ, దేశంలోని యితర ప్రాంతాలలో యీ కార్యక్రమాన్ని విస్తరించటానికీ చర్యలు తీసుకొంటారు.

చైనా చె భారత భూభాగం ఆక్రమణ

రాజ్యసభలో దినేష్‌సింగ్ ప్రకటన: సరిహద్దు వివాదంపై చర్చలకు సిద్ధమని వివరణ

న్యూఢిల్లీ, జులై 23:

చైనా భారత భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించుకున్నదని, అది దానిని ఖాళీ చేయాలని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులో గిల్గిట్-సింకియాంగ్ రోడ్డు నిర్మాణంపై ప్రవేశపెట్టబడిన సవాధన తీర్మానంపై చర్చ సందర్భంలో ఒక ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, జాతీయ (శేయస్సు, ఆత్మగౌరవానికి భంగం కలుగకుండా చైనాతో సరిహద్దు వివాదాలను గురించి చర్చించడానికి భారత్ సిద్ధంగా ఉన్నదన్నారు.

చైనాయే ఇందుకు అనుకూలమైన వైఖరిని ప్రదర్శించవలసి ఉన్నదన్నారు.

గిల్గిట్-సింకియాంగ్ రోడ్డును గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఈ ఆక్రమమైన చర్యకుగాను చైనాకు భారత్ నిరసన తెలియజేసిందని, ఇది ఆ ప్రాంతంలో శాంతికి ప్రమాదకరమని సూచించిందని చెప్పారు. మన దేశభద్రతకు ఏర్పడే ప్రమాదాన్ని గురించి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసునని, మన (శేయస్సు పరిరక్షణకు అవసరమైన చర్యలన్నింటిని తీసుకుంటున్నదని ఆయన చెప్పారు.

సరిహద్దు వివాదంపై చైనాతో భారత్ చర్చలు ప్రారంభిస్తుందా? అని శ్రీ ఎస్. ఎల్. ముసిస్వామి కాం. ప్రశ్నించారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేయడం వల్ల సంప్రాంతంలో ఉద్రిక్తత పెరిగగలదని సోవియట్ యూనియన్‌కు భారత్ స్పష్టంగా తెలియజేసిందా? అని శ్రీ వి. ఎ. కుంకర్ణి, కాం. ప్రశ్నించారు.

శ్రీ సింగ్ సమాధానమిస్తూ పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయివల్ల ఉద్రిక్తత, చిక్కులు ఏర్పడగలవని సోవియట్ యూనియన్‌కు భారత్ సూచించిందని తెలిపారు.

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ సమస్యను సైనిక పరిష్కారాన్ని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించవచ్చునని శ్రీ ఎల్. టి. పార్థసారథి కాం. చేసిన సూచనను గురించి మంత్రి ప్రస్తావిస్తూ సైనిక వ్యూహాన్ని తమ మంత్రిత్వ శాఖ సూచించదన్నారు. శాంతియుతమార్గాల ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని భారత్ వాంఛిస్తున్నదని ఆయన పేర్కొంటూ, కాల్పమేగా భారత్ అభిప్రాయంతో పాకిస్తాన్ విభేదించగల్గిన ఆశాభావం వ్యక్తం చేశారు.

యు.ఎన్.ఐ.

— — —:o:— — —

జంటనగరాలలో సత్యాగ్రహుల అరెస్టు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జులై 23: దర్శనం (బేగంబజార్, ఆబిడ్స్)ల మధ్య సత్యాగ్రహం చేసినందుకు కొందరు బాలికలతోసహా అయిదు గిట్లు తెలంగాణా కార్యకర్తలను నేడు ఉదయం అరెస్టు చేశారు.

ఆబిడ్స్ వద్ద సత్యాగ్రహం చేసిన పదకొండు మహిళల బిట్టును కూడా అరెస్టు చేశారు.

సత్యాగ్రహులు నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాకపోకలకు కొద్దిగా ఆటంకం కలగించారు.

పాత్రికేయులపై నేడే చర్చ

లోక్‌సభలో వాగ్వివాదానంతరం ఉపసభాపతి శ్రీ ఖాదిల్కర్ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 23: అధికారం ద్వారా రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి మార్క్సిస్టులు శాసన సభలోకి ప్రవేశిస్తున్నారని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌లు చేసినట్లుగా పేర్కొన్న పత్రికటనపై లోక్‌సభ రేపు చర్చిస్తుంది.

అనేకమైన ధర్మసందేహాలు ప్రస్తావనకు వచ్చిన మీదట ఉప సభాపతి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ పై విధంగా తమ నిర్ణయాన్ని తెలియజేశారు. ప్రకటన పూర్తి పాఠం సభ వారి ఎదుట ఉంచడానికి శ్రీ ఎ. కె. గోపాలన్‌కు ఉప సభాపతి అనుమతించారు.

ఈ అంశంపై శ్రీ ఎస్. శివప్ప స్వ. మరి నలుగురు ప్రతిపాదించిన సవాధన తీర్మానాలపై అరగంటపాటు గందరగోళం జరిగింది. తీర్మానం వేడే చర్చించాలని జనసంఘం, స్వతంత్ర సభ్యులు కోరారు. కమ్యూనిస్టులు, మార్క్సిస్టు కమ్యూనిస్టులు వ్యతిరేకించారు.

పత్రికలలో వచ్చిన గోపాలన్ ప్రకటనను ఆధారంగా సభవారు తీసుకోరాదని శ్రీ పి. రామమూర్తి, అ. క. అన్నారు.

శ్రీరామమూర్తి, ధర్మ సందేహం పరిగణ ఉందని దానిని తాము అనుమతిస్తున్నామని శ్రీ ఖాదిల్కర్ అన్నారు. కమ్యూనిస్టు సభ్యులు హర్షధ్వనాలు చేశారు.

తీర్మానంపై మంత్రి సమాధానం విన్న తరువాతనే శ్రీరామమూర్తి ప్రస్తావించిన అంశాన్ని వినాలని శ్రీ ఎస్. పి. సి. నాయుడు కాం చెప్పిన ధర్మ సందేహాన్ని ఉప సభాపతి త్రోసిపుచ్చారు.

తీర్మానంలో ఒక సభ్యుని ప్రవర్తన ఇమిడి ఉన్నదన్నారు.

సభ్యుని ప్రవర్తన తప్పుగా ఉంటే సభ వారంతా దానిని చర్చించవచ్చు. మందలించవలసి ఉంటే శ్రీ గోపాలన్ సమాధానం విన్న తరువాత మందలించవచ్చు.

సవాధన తీర్మానాన్ని స్వీకరించిన తరువాత దానిని చర్చించాలని జనసంఘ సభ్యుడు శ్రీ ఎ. బి. వాజపాయ్ శ్రీ కె. ఎల్. గుప్తాలు వాదించారు.

ముందు మంత్రి ప్రకటన చేయాలనీ స్వతంత్ర సభ్యుడు శ్రీ పిలోమోడి అభిప్రాయం వ్యక్తపరచారు.

సైక్లోస్టైలింగ్ చేసి ప్రచురించిన లేఖ తమ వద్ద ఉండగా తాను ఎందుకు ముందుగా వివరించరాదని శ్రీ గోపాలన్ అన్నారు.

ఉల్కల ప్రమాదం తప్పించుకొన్న అపోలో యాత్రికులు

హ్యూస్టన్, జూలై 23: చంద్రగములు ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్‌లు చంద్ర మండలంపై విహారం పూర్తి చేసుకుని తిరిగి వస్తుండగా చంద్రమండలంపై పడిన ఉల్కాపాతాలు వారికి ఎలాంటి హానికలిగించలేదు.

ఒక్క ఉల్క కనుక వారిపైన పడిన పక్షంలో వ్యోమగాములు రోదసీ దుస్తులు ధ్వంసమైపోయి వారు విగతజీవులు అయివుండేవారు.

అయితే ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్‌లు చంద్ర మండల విహారం పూర్తి చేసుకుని మాతృ నౌక కొలంబియాను చేరుకున్న తర్వాత కంట్రోలు అధికారులు ఉల్కాపాతాలు వారు గురికాలేదని తెలిపారు.

ఇండియన్ ఏర్‌లైన్స్ సంస్థ అధికారికి అమెరికా కంపెనీ ప్రతినిధి లేఖ: రాజ్యసభలో గందరగోళం

న్యూఢిల్లీ, జులై 23:

అమెరికాకు చెందిన డగ్లస్ కంపెనీ ప్రతినిధి ఒకరు "ఇండియన్ ఏర్‌లైన్స్" సంస్థ అధికారి ఒకరికి 1967వ సంవత్సరం అక్టోబర్ మాసంలో డి సి—9 విమానం కొనుగోలు విషయంలో కొంతిమొత్తం చెల్లిస్తామని వాగ్దానం చెప్పబడుతున్న ఉత్తరంపై నేడు రాజ్యసభలో పెద్ద పెట్టున గందరగోళం చెలరేగింది.

ఇండియన్ ఏర్‌లైన్స్ సంస్థచే డిసి—9 విమానాన్ని కొనుగోలు చేసే విషయంలో ఆ రోజుల్లో ఇండియన్ కంపెనీ తరపున ఎవరో ఒకరు ఇచ్చారని చెప్పబడుతున్న ఆ లేఖ యొక్క పోటో స్టాట్ కాపీ ప్రభుత్వానికి రెండు మూడు మాసాల క్రితం అందింది అని, దీనిపై ఇంకా దర్యాప్తు జరుగుతుంది అని డా. కరణ్ సింగ్ చెప్పారు. ఈలోగా ఇండియన్ఏర్‌లైన్స్ సంస్థనుండి దీనిపై జవాబుకై నిరీక్షిస్తున్నామని, ఆరోపణ క్రిందనున్న అధికారి పదవి విరమణ చేయటానికి ముందు సెలవు తీసుకుని ఉన్నారనికూడా మంత్రి వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: ప్రభు

(మిగతా 3వ కాలంలో)

డేవిస్ కప్పు టెన్నిస్ జట్టులో చేరటానికి కృష్ణన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, జులై 23: వచ్చే నెలలో బుకారెస్టులో భారత్ రుమేనియా దేశాల మధ్య జరుగనున్న డేవిస్‌కప్పు పోటీలో భారతజట్టులో ఆడటానికి శ్రీ రామకృష్ణన్ నిరాకరించారు. ఈ పోటీ ఆగస్టు 1 నుండి 3 వరకు జరుగుతుంది.

భారత టెన్నిస్ మండలి గౌరవకార్యదర్శి శ్రీ ఎల్. కె. ఖన్నాకు శ్రీ కృష్ణన్ ఒక టెలిగ్రాం పంపుతూ తాను వ్యాపార కార్యకలాపాల వలన చాలా రోజులుగా టెన్నిస్ ఆడటం లేదు కాబట్టి జట్టులో తమను చేర్చవలదని కోరారు.

మొన్న యిచ్చిన ప్రకటించబడిన భారత డేవిస్ కప్పు టెన్నిస్ జట్టులో శ్రీ ప్రేంజిత్ లాల్) శ్రీ జైదీప్ ముఖర్జీ, శ్రీ అభిజిత్ లాల్‌లు వున్నారు.

నంబూద్రిపాద్, గోపాలన్‌ల ప్రకటనపై నేడే చర్చ

లోక్‌సభలో వాగ్వివాదానంతరం ఉప సభాపతి శ్రీ ఖాదిల్కర్ నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 23: అధికారం ద్వారా రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి మార్క్సిస్టులు శాసన సభలోకి ప్రవేశిస్తున్నారని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌లు చేసినట్లుగా పేర్కొన్న పత్రికటనపై లోక్‌సభ రేపు చర్చిస్తుంది.

అనేకమైన ధర్మసందేహాలు ప్రస్తావనకు వచ్చిన మీదట ఉప సభాపతి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ పై విధంగా తమ నిర్ణయాన్ని తెలియజేశారు. ప్రకటన పూర్తి పాఠం సభ వారి ఎదుట ఉంచడానికి శ్రీ ఎ. కె. గోపాలన్‌ను ఉప సభాపతి అనుమతించారు.

ఈ అంశంపై శ్రీ ఎస్. శివప్ప స్వ. మరి నలుగురు ప్రతిపాదించిన సవాధన తీర్మానాలపై అరగంటపాటు గందరగోళం జరిగింది. తీర్మానం వేడే చర్చించాలని జనసంఘం, స్వతంత్ర సభ్యులు కోరారు. కమ్యూనిస్టులు, మార్క్సిస్టు కమ్యూనిస్టులు వ్యతిరేకించారు.

పత్రికలలో వచ్చిన గోపాలన్ ప్రకటనను ఆధారంగా సభవారు తీసుకోరాదని శ్రీ పి. రామమూర్తి, అ. క. అన్నారు.

శ్రీరామమూర్తి, ధర్మ సందేహం పరిగణ ఉందని దానిని తాము అనుమతిస్తున్నామని శ్రీ ఖాదిల్కర్ అన్నారు. కమ్యూనిస్టు సభ్యులు హర్షధ్వనాలు చేశారు.

తీర్మానంపై మంత్రి సమాధానం విన్న తరువాతనే శ్రీరామమూర్తి ప్రస్తావించిన అంశాన్ని వినాలని శ్రీ ఎస్. పి. సి. నాయుడు కాం చెప్పిన ధర్మ సందేహాన్ని ఉప సభాపతి త్రోసిపుచ్చారు.

తీర్మానంలో ఒక సభ్యుని ప్రవర్తన ఇమిడి ఉన్నదన్నారు.

సభ్యుని ప్రవర్తన తప్పుగా ఉంటే సభ వారంతా దానిని చర్చించవచ్చు. మందలించవలసి ఉంటే శ్రీ గోపాలన్ సమాధానం విన్న తరువాత మందలించవచ్చు.

సవాధన తీర్మానాన్ని స్వీకరించిన తరువాత దానిని చర్చించాలని జనసంఘ సభ్యుడు శ్రీ ఎ. బి. వాజపాయ్ శ్రీ కె. ఎల్. గుప్తాలు వాదించారు.

ముందు మంత్రి ప్రకటన చేయాలనీ స్వతంత్ర సభ్యుడు శ్రీ పిలోమోడి అభిప్రాయం వ్యక్తపరచారు.

సైక్లోస్టైలింగ్ చేసి ప్రచురించిన లేఖ తమ వద్ద ఉండగా తాను ఎందుకు ముందుగా వివరించరాదని శ్రీ గోపాలన్ అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ చట్టం

ప్రధానికి 33 మంది ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 23: సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వు దృష్ట్యా బ్యాంకుల జాతీయకరణపై తక్షణమే పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి దానిని వీలైనంత త్వరలో ఆమోదించేటట్లు చూడాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి 33 మంది పార్లమెంటు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

కొందరు కాంగ్రెస్ సభ్యులతో సహా 8 రాజకీయ పార్టీలకు చెందిన సభ్యులు ప్రధానికి పంపిన ప్రాసిన లేఖలోపై విధంగా పేర్కొన్నారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రభుత్వశాసనసంబంధమైన కార్యక్రమాలలో బ్యాంకుల జాతీయ కరణను చట్టాన్ని చేయడానికి అత్యధిక ప్రాముఖ్యత నివ్వాలని తాము భావిస్తున్నట్లు తెలియ జేశారు.

ఈ లేఖపై సంతకాలు చేసిన వారిలో మితవాద కమ్యూనిస్టు నాయకుడు (శ్రీ డాంగే, శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి.), శ్రీ డి. ఎస్. తివారి కాం., శ్రీ పి. రామమూర్తి సి. కమ్యూ., కె. రాజారాం డి. ఎం. కె., ఎస్. ఎం. జోషి ఎస్. ఎస్. పి., టి. కె. చౌధురి ఆర్. ఎస్. పి., శ్రీ ఎస్. సి. పి. శర్మంత బంగ్లా కాంగ్రెసు. కె. కప్పు పి. ఎస్. పి., శ్రీ ఎస్. ఎస్. బెనర్జీ, శ్రీ ఎన్. సి. ఛటర్జీ ఇండి. ఉన్నారు.

ఆగస్టు 30న ఉపరాష్ట్

రాష్ట్రపతి ఎన్నిక వ్యవహారం:

ప్రతిపక్షాల చర్చలు వైఫల్యం

ఉమ్మడిగా అభ్యర్థిని నిలబెట్టడంలో ఏకాభిప్రాయం కుదరని పరిస్థితి

న్యూఢిల్లీ, జూలై 23.

రాష్ట్రపతిపదవికి జరిగేపోటీలో మూడో అభ్యర్థిని ఉమ్మడిగా నిలబెట్టడానికి కాంగ్రెసేతర ఎక్కాలు చేసిన కృషి విఫలమైంది.

వివిధ కాంగ్రెసేతరపక్షాల నాయకులతోను, కొందరు కాంగ్రెసేతర ముఖ్యమంత్రులతోను రెండురోజులపాటు సంభాషణలు జరిపిన తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న ఆ సంభాషణలు పూర్తి అయిన పిదప పై విషయాన్ని సూచనప్రాయంగా తెలియజేశారు.

కాంగ్రెస్ అధికార అభ్యర్థి అయిన శ్రీ నీలం సంజీవరెడ్డికి పోటీగా అందరూ కలసి ఒక వ్యక్తిని నిలబెట్టడంలో వివిధ ప్రతిపక్షాల నాయకుల ఆమోదాన్ని తాను పొందలేకపోయాను కరుణానిధి చెప్పారు.

నిన్న సాయంకాలం ఏర్పాటు చేసిన కాంగ్రెసేతర ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఆయన రద్దుచేశారు.

మూడో అభ్యర్థి ఎవరైనా నిలబడితే ఆ వ్యక్తి నామినేషన్లను దాఖలు చేయడానికి ఇవ ఒక రోజు వ్యవధి మాత్రమే వున్నది.

స్వతంత్రపార్టీ ప్రతిపాదించిన శ్రీ పి. డి. దేశ్‌ముఖ్ అభ్యర్థిత్వానికి ప్రతిపక్ష నాయకులలో అధికసంఖ్యాకులు వ్యతిరేకతను తెలిపారు.

శ్రీ కరుణానిధి తన చర్చల సమయంలో ఈ క్రిందివిధంగా ప్రచారం చేశారు:

మూడో అభ్యర్థి కావాలని కోరే కాంగ్రెసేతర పక్షాలు తమ రెండో వోటును శ్రీ వి. వి. గిరికి వేయాలి. శ్రీ గిరిని ఉత్తరప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీలు, సంయుక్త సోషలిస్టుపార్టీ బలపరుస్తున్నాయి. మూడో అభ్యర్థిని ఇవ్వజేసిన పార్టీలవారు తమ మొదటి వోటును శ్రీ గిరికి, రెండో వోటును మూడవ అభ్యర్థికి వేయాలి.

ఈ సూచన కొన్నిపార్టీలవారికి ఆమోదయోగ్యం కాలేదని శ్రీ కరుణానిధి చెప్పారు.

శ్రీ కరుణానిధి పోటీపెట్టి గరిష్ఠపైన అంగీకారం లభించగలదని పి. ఎస్. పి. పునరుద్ఘాటించింది. శ్రీ కరుణానిధి ఇందుకు తిరస్కరించారు.

మూడో అభ్యర్థిని నిలబెట్టడానికి శ్రీ కరుణానిధి, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నామ్‌సింగ్ వ్యతిరేకించారు. మూడో అభ్యర్థిని నిలబెట్టినట్లయితే కాంగ్రెస్ విజయానికి దోహదం చేసినట్లవుతుందని వారు వాదించారు.

ప్రతిపక్షాలవారిమధ్య ఐక్యత వుండాలని శ్రీ కరుణానిధి ఉద్ఘాటించారు. రాష్ట్రపతి ఎన్నికలో పాలుకావలసివున్న మొత్తం 8.6 లక్షలవోట్లలో కాంగ్రెస్‌కు 4.5 లక్షలవోట్లు, ప్రతిపక్షాలకు 4.1 లక్షలవోట్లు వున్నాయి.

శ్రీ కరుణానిధి గత రెండురోజుల్లోను ఈ క్రిందివారితో చర్చలు జరిపారు: శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, పి. రామమూర్తి (అ.క), త్రిదిబ్‌కుమార్ చౌదరి (ఆర్. ఎస్. పి), భూపేష్‌గుప్తా (మి.క), మసాని, దండేకర్ (స్వతంత్ర), ఎస్. జి. గోలే, ఎస్. ఎస్. ద్వివేదీ, వాజ్‌పాయ్ (పి. ఎస్. పి), ఎ. బి. వాజపాయీ (జన), జార్జి ఫెర్నాండెజ్, మధులిమాయే (ఎస్. ఎస్. పి), అజయ్ ముఖర్జీ, జ్యోతిబాసు, కెంగల్), గుర్నామ్‌సింగ్ (పంజాబ్), కృష్ణ మీనన్, విత్తబాసు (ఫార్వర్డ్‌బ్లాక్), మహ్మద్ ఇస్మాయిల్ (ముస్లింలీగ్).

ఇండిపెండెంట్ల సమాలోచనలు

శ్రీ తెన్నేటి విశ్వనాథం కన్వీనర్‌గాగల ఐక్య ఇండిపెండెంట్ పార్లమెంటరీగ్రూపు నిన్న సమావేశమై రాష్ట్రపతి ఎన్నికలో ఏ అభ్యర్థిని బలపరచాలి అనే విషయాన్ని గురించి చర్చించింది.

జాతీయం చేసిన బ్యాంకులకు రిజర్వు బ్యాంకు సలహాలు

అభ్యర్థనల వివరణ

న్యూఢిల్లీ, జూలై 23 : బ్యాంకింగ్‌చట్టాల క్రింద లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని, రిజర్వుబ్యాంకు, జాతీయం చేయబడిన వాణిజ్యబ్యాంకులకు సుప్రీంకోర్టు తాత్కాలికస్టే ఉత్తర్వు పరిధిలోకి వచ్చే అంశాలన్నిటి సలహా యివ్వగలదని అభిప్రాయపడ్డారు వారు చెప్పారు.

సుప్రీంకోర్టు తాత్కాలిక ఉత్తర్వు జాతీయీకరణను ప్రభావితం చేయదని ప్రభుత్వం పేర్కొన్నది.

ఆర్డినెన్స్‌లోని 10, 11, 12 అధికరణాలకు సంబంధించి సుప్రీంకోర్టు తన ఉత్తర్వు యిచ్చింది. ఈ నిబంధనలు కస్టోడియన్ ద్వారా బ్యాంకుల నిర్వహణ, వారికి సహాయపడడానికి సలహాబోర్డుల ఏర్పాటు, జాతీయం చేయబడిన బ్యాంకులకు ఆదేశాలకు సంబంధించినవి.

కస్టోడియన్లకు సలహా సూచనలు, అందజేసే సలహా బోర్డులు మామూలుగా ఒకటి రెండు వారాల్లో ఏర్పాటు చేయవలసి వున్నది. సుప్రీంకోర్టు ఉత్తర్వువల్ల బ్యాంకింగ్ నిబంధనల చట్టంక్రింద రిజర్వు బ్యాంకు సలహాలిస్తుంది.

జాతీయం చేయబడిన బ్యాంకుల ప్రస్తుత అధ్యక్షులు, జాతీయీకరణకు ముందు పనిచేస్తున్న వేతనాలతోనే ఆ యా బ్యాంకుల కస్టోడియన్లుగా నియమించబడతారని, ఆర్డినెన్స్‌లో పేర్కొనబడి వున్నందున, బ్యాంకుల అధ్యక్షులే కస్టోడియన్లుగా వ్యవహరించడానికి సుప్రీంకోర్టు ఉత్తర్వు భంగం కలిగించదని ఆశించబడుతున్నది.

జాతీయం చేయబడిన బ్యాంకులకు వచ్చే ఆదేశాల విషయంలో ఆ ఆదేశాల స్వరూప స్వభావాల గురించి ఆర్డినెన్స్‌లో పేర్కొనడం జరగలేదు. ప్రభావితమయ్యే సంబంధించిన విధానాల విషయంపై, రిజర్వుబ్యాంకు గవర్నర్‌తో సంప్రదించిన అనంతరం ఆ బ్యాంకులు కేంద్రం ఆదేశాలిస్తుందని మాత్రమే ఆర్డినెన్స్‌లో పేర్కొనడం జరిగింది,

బ్యాంకులకిచ్చే ఆదేశాలు సామాజిక అదుపు పాయింటరుగా చేయబడిన 1968 బ్యాంకింగ్ చట్టాల నవరణచట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా వుండరాదని, కోర్టు చేసిన తీర్పు, ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా దాఖలైన దరఖాస్తుపై తీర్పు వచ్చేవరకు పెద్ద ఇబ్బంది కలిగించకపోవచ్చునని భావించబడుతున్నది.

కోర్టు ఆదేశంగా ఉత్తర్వు చేయకపోయినప్పటికీ, రిజర్వుబ్యాంకులో సంప్రదించి బ్యాంకుల నిర్వహణ, ఆదేశాల వివరాలను రూపొందించడానికి మరికొంత వ్యవధి పట్టివుండేది.

సుప్రీంకోర్టు స్టే: బొంబాయిబ్యాంకుల అయోమయం

బొంబాయి, జూలై 23 : దేశంలోని 14 పెద్ద బ్యాంకులను జాతీయం చేస్తూ జారీఅయిన ఆర్డినెన్స్ కొన్ని నిబంధనలపై సుప్రీంకోర్టు సంజారు చేసిన తాత్కాలిక స్టేఉత్తర్వు, బొంబాయిలోని బ్యాంకర్లలో కొంత అయోమయానికు కారణమైంది.

ఆఖరికి రిజర్వు బ్యాంకు కూడా, సుప్రీంకోర్టు ఉత్తర్వు, దాని సరైన అంతరార్థపుష్పాన్ని, జాతీయం చేయబడిన బ్యాంకుల కార్యనిర్వాహక అధికారుల విధులు, హోదాల గురించి సరైన వివరణ ఇవ్వలేకపోయినది.

ఈ విషయంలో ఏమీ చెప్పడానికి రిజర్వు బ్యాంకు అధికారులు నిరాకరించారు. బాంకర్లలో కొందరు వివరణలు కోరగా, తాము కేంద్ర ఆర్థికశాఖనుంచి ఆదేశాలకోసం ఎదురు చూస్తున్నట్లు రిజర్వు బ్యాంకు అధికారులు చెప్పినట్లు తెలియవచ్చింది.

రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నర్ శ్రీ బి. ఎస్. ఆదార్‌కర్, కార్యనిర్వాహక డైరెక్టర్ శ్రీ ఆర్. కె. శేషాద్రి నిన్న ఆర్థిక మంత్రిత్వశాఖ వీలువుపై ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. సుప్రీంకోర్టు ఉత్తర్వు, దానిలోనుపాతుల ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని గురించి వారు కేంద్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి, వివరణలు తెలుసుకుంటారని భావించవచ్చు.

అయితే సుప్రీంకోర్టు ఉత్తర్వుకు నిన్న సాయంత్రం పార్లమెంటులో ప్రధాని ఇచ్చిన వివరణతో, బ్యాంకుల అధ్యక్ష కస్టోడియన్లు న్యూలంగా నియమితులవుతున్నారు. బ్యాంకులు ప్రభుత్వ యాజమాన్యానగల జాతీయం చేయబడిన సంస్థలుగా మామూలుదైనందిన కార్యకలాపాలు నిర్వహించడానికి సుప్రీంకోర్టు ఉత్తర్వు అభ్యంతరకరం కాదని వారు భావిస్తున్నారు. (యు. ఎన్. ఐ.

—:o:—

వాషింగ్టన్, జూలై 23 : ఒకినావానుంచి పూరణ వాయువును తొలగిస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ నిన్న ప్రకటించింది. ఇటీవల ఈ వాయువుకు సంబంధించి జరిగిన ప్రమాదంలో 24 మంది గాయపడ్డారు.

బీహార్, బెంగాల్ సరిహద్దులో దోమ్మీ, కాల్పులు: 12 మరణం

ప్రజాన్యాయస్థానంలో ఒకవ్యక్తికి మార్క్సిస్ట్ పార్టీవారు జరిమానా విధించిన ఫలితం

కిషన్‌గంజ్ (బీహార్), జూలై 23 : బీహార్ పశ్చిమబెంగాల్ సరిహద్దులోని ఇస్లాంపూర్ సబ్‌డివిజన్‌కు చెందిన పకారియా టౌన్‌లోని కంకి గ్రామంలో నిన్న ఉదయం జరిగిన కొట్లాటలు గుంపులపై పోలీసుల కాల్పుల ఫలితంగా 12 మంది మరణించారని, పలువురు గాయపడ్డారని యిక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు వెంన్న పాయంత్రం హోటళ్లలో ఆనే వ్యక్తికి ప్రజాన్యాయస్థానంలో 5 వందల రూపాయలు జరిమానా విధించిన ఫలితంగా అల్లరి ప్రారంభమైందని అధికారవర్గాల వారు చెప్పారు.

ఫార్వర్డ్‌బ్లాక్ కార్యకర్తలు జోక్యం చేసుకోగా, వారి నాయకులలో యిద్దరిని, మరి కొంతమందిని నిర్దాక్షిణ్యంగా చావబాదడం జరిగింది. మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు చెప్పినందునే ఈ పని జరిగిందని చెప్పబడుతున్నది.

—:o:—

గుంటూరు జిల్లాలో జూనియర్ కళాశాలలు

శ్రీ వావిలాల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 23: గుంటూరు జిల్లాలో సత్తెనపల్లి వినుకొండ, చేటపాలెం, రేపల్లె పిట్టలవారిపాలెం, గుంటూరు, మద్దిపాడులలో జూనియర్ కళాశాలలు పెట్టబోతున్నారని అక్కడ, కమిటీలు ఆను ఏర్పాట్లు చేయగలరని ఆశిస్తున్నానని శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య తెలియచేశారు. మంత్రులను, విద్యాశాఖ కార్యదర్శిని డైరెక్టరును కలిశామని ప్రజాసహకారం లభించుటకు పూర్తిగా కావాలని కోరారు.

తెలంగాణాలోని కొత్త ఉద్యోగాలు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జూలై 23 : గత మూడు మాసాలలోను తెలంగాణాలో ప్రత్యేకంగా గాని మామూలుగా జరిగే పద్ధతిలోగాని ఏర్పాటు చేయబడిన ఉద్యోగాలలో 2300 దాకా నింపి వేయబడినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

"మిగిలిన ఉద్యోగ స్థానాలు కూడా త్వరలో 'భర్తీ' చేయబడతాయి" అని ఆయన పేర్కొన్నారు.

గత జనవరిలో తెలంగాణానుంచి ఆంధ్ర ప్రదేశ్‌కు ఉద్యోగులను బదిలీచేస్తు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు చెల్లకపోవడంతో ఆంధ్ర ప్రభుత్వం తెలంగాణాలో 2 వేల స్థానాలను కొత్తగా తెలంగాణా వాసులను నియుక్తులను చేయడానికిగాను రూపొందించారు.

తెలంగాణాలో ప్రశాంతి పునరుద్ధరణ

నలుగురు మంత్రుల విజ్ఞప్తి: ప్రత్యేక సదుపాయాలపై శ్రద్ధగా ప్రభుత్వ పరిశీలన

హైదరాబాదు, జూలై 23:

తెలంగాణావారికి ఉద్యోగాల విషయంలో రక్షణలు, తెలంగాణా నిధులు నిధుల ఏకీకరణ, తెలంగాణా ప్రాంతీయ సంఘం శక్తివంతంగా పనిచేయడానికి దానికి కొన్ని అధికారాలివ్వడం గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ జె.వి నరసింగరావు నిన్న ఇక్కడ చెప్పారు.

ఆకాశవాణికిచ్చిన గోష్ఠిలో మాట్లాడుతూ, గడచిన ఆరుమాసాలలో తెలంగాణా ఒక క్లిష్టమైన దశను అనుభవించిందని శ్రీ నరసింగరావు చెప్పారు. రావలసిన వాటికోసం ఫిర్యాదులు చేయడం ప్రజాస్వామిక పద్ధతి అనీ, దవర్జన్యానికి, ప్రభుత్వానికి, ప్రజలకు చెందిన ఆస్తుల విధ్వంసానికి పాల్పడడం సంఘవ్యతిరేకమని, ఈ సంఘవ్యతిరేక చర్యలవల్ల వాటికి పడిగట్టిన వారి లక్ష్యమే దెబ్బతినిపోతుందని ఆయన వివరించారు.

ఈ గోష్ఠి నిన్న సాయంత్రం ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంనుంచి ప్రసారితమైంది.

తెలంగాణాలో జరిగిన సంఘటనలవల్ల పన్ను చెల్లింపుదారులు భీతావహంగా నష్టపడ్డారని, తెలంగాణా ఆర్థికవ్యవస్థ దెబ్బతిన్నదని శ్రీ నరసింగరావు చెప్పారు. తిరిగి విజ్ఞతాయుతంగా వ్యవహరిస్తే యిప్పటికైనా ఈ ప్రాంతం పునరుజ్జీవన పొంది, తిరిగి ప్రగతిపథగామి కావచ్చునని ఆయన అన్నారు. పరిస్థితిని మామూలుదశకు తెచ్చి, దానిని సుస్థిరం చేయడానికి అందరూసహకరించాలనిఆయనకోరారు.

సమ్మె విరమించినందుకు తెలంగాణా ఎన్. జి. వోలు అభినందనకు అర్హులని ఆయన చెప్పారు. వారు తిరిగి పనిలో చేరడం పరిస్థితి మామూలుదశకు రావడానికి తొలిమెట్టు అని ఆయన అన్నారు. గత ఆరునెలలుగా మూతపడివున్న స్కూళ్లు, కళాశాలలు తిరిగి తెరవడం యిక జరగవలసి వున్నదన్నారు.

ఇదే గోష్ఠిలో మంత్రులు శ్రీయుతులు జి. వెంగళరావు, అక్కిరాజు వాసుదేవరావు, వి. పురుషోత్తమరెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత ఆందోళనను విరమించి, వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణా సత్వరాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించడం అవసరమని ఉద్ఘాటించారు.

తూర్పు గోదావరిలో కుటుంబనియంత్రణ

భారీఎత్తున జరుపాలని పరిషత్ అధ్యక్షుని విజ్ఞప్తి

కాకినాడ, జూలై 23 : వర్తమాన సంవత్సరంలో కుటుంబ నియంత్రణా కార్యక్రమాన్ని పంచాయతీలు స్వీకరించవలసిందిగా జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు కోరారు. ముఖ్యమైన కార్యక్రమంగా పరిగణించాలన్నారు. ఆగస్టులో ప్రతిసమితిలోను సామూహిక వేసెక్టమీ శిబిరాలు నిర్వహించాలన్నారు.

ఈ విషయంలో ఉత్సాహాన్ని యివ్వడానికి ఉత్తమ పంచాయతీల కోసం జిల్లాపరిషత్ నిధులలో రెండు లక్షలు కేటాయించారు. ఎక్కువ వేసెక్టమీలు సాధించిన 20 పంచాయతీ సమితులలోని ఉత్తమ పంచాయతీలకు పంచాయతీ భవనాలకోసం రూ. 7500లు గ్రాంటుగా యిస్తారు. అదే మొత్తం పంచాయతీ తరపున యివ్వవలసి ఉంటుంది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ. 7.00 మ 1.50, సా. 7.00 ఆంగ్లంలో వార్తలు ఉ 6.40, 8.15 మ. 1.30, సా. 6. రా. 9.00 10.30

శుక్రవారం, జూలై 25

హైదరాబాద్ ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 గాంధిమార్గము 7.40 స్వరవల్లరి 7.45 స్తుతిమాల 7.55 జాతీయ సంగీతం 8.30 వాద్యగోష్ఠి

మ. 11.45 ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 స్త్రీల కార్యక్రమం 1.40 చిత్రతీరు 2.10 పాటలు

సా. 5.55 ప్రసారవిశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 కుటుంబ నియంత్రణపై నాటిక 7.30 చిత్రతీరు 7.45 యువసాహితి 8.15 లలితరంగం 8.45 నాదబింధు 9.15 చిత్రతీరు 9.30 క్విరినెట్ 10.35 జన గణ మన.

హైదరాబాద్ బి

కడప 333.3 మీ

విశాఖపట్నం 322.6 మీ

సా. 5.55 సంజీ రా. 10.35 జన. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీతం 6.45 సుగం సంగీత్ 7.00 వాద్య సంగీత్

మ. 12.00 వాద్యసంగీతం 2.20 సుగంసంగీత్ 2.30 పి. హెచ్. పీతాంబరరావు 8.30 సుగం సంగీత్ 9.00 చిత్రఫిట్‌సే 10.00 పి. హెచ్. పీతాంబరరావు 10.30 జన గణ మన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 గాంధిమార్గము 7.40 పయోలన్

మ. 11.45 ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 తరుణిమండలి 2.01 విరాపు సంగీతం

సా. 5.30 పయోలన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 సద్యనుడుం 6.25 వ్యవసాయదారులకు 6.30 లక్ష్మీ శంకర్ నిర్మలాదేవి 7.15 ఇంగ్లీషులు 7.45 యువసాహితి 8.15 లలితరంగం 8.30 వాద్య సంగీతం 9.15 చిత్రతరంగం 10.35 జన గణ మన.

మద్రాసు

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.05 భక్తి రాగిణి 6.35 అరుణ్ వాయ్స్ 6.45 వాద్యస్వరం 7.30 గాంధి అంజలి 7.55 విరాపు సంగీతం 8.00 రాగం, తానం, పల్లవి 8.45 చిత్రగానం 9.15 పీతా వాగల్ట్ 9.45 వాద్య సంగీతం 10.00 నాదస్వరం 10.30 మధుర గీతం

మ. 11.55 ప్రాంతీయ సెయిదిగల్ 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 పాటశాలలకు 1.00 స్త్రీలకు 1.30 చిత్ర గానం 1.40 వాద్యగోష్ఠి 2.10 పాటశాలలకు

సా. 5.30 సంగీత పాటలు 5.45 పిల్లలకై 6.00 విరాపు సంగీతం 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.30 వాద్య సంగీతం 6.45 శ్రోతలకోరిన పాటలు, 7.30 వ్యవసాయదారులకు 8.00 ప్రసంగం 8.15 రూపకం 9.15 సూకల చివరత్య వారాలు 10.30 చిత్రగానం 11.00 జన గణ మన.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకై విచారం

ఢిల్లీలో తెలంగాణా ఎం. ఎల్. ఏ ల చర్చలు

న్యూఢిల్లీ, జూలై 23 : తెలంగాణాకు చెందిన నల్గురు శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనను వెంటనే విధించాలని కోరుతూ ఇక్కడ ప్రచారం ప్రారంభించారు.

వారు ఒకటి, రెండు రోజులలో ప్రధాన మంత్రిని, దేశీయాంగ మంత్రిని, తదితర నాయకులను కలసుకోబోతున్నారు.

పలువురు పార్లమెంటు సభ్యులతో వారు ఈవేళ చర్చలు ప్రారంభించారు. తెలంగాణాకు చెందిన శాసన సభ్యులు శ్రీయుతులు కె. రాజమల్లు, కె. రామచంద్రారెడ్డి, ఎం. బాగారెడ్డి, ఇ. లింగయ్య ఇక్కడకు వచ్చారు.

—:o:—

శ్రీకాకుళం జిల్లా గామంపై నక్సలైట్ల దాడి: ఇద్దరి హత్య

